తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 178
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 29-01-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి

## సీఎం రేవంత్ తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ
# కాంగ్రెస్ లో చేరికపై క్లారిటీ




**జయభేరి, హైదరాబాద్ :**
రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వార్తలు ప్రచారం అయ్యాయి. తన నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంను కలిశానని, కాంగ్రెస్ లో చేరడంలేదని ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెళ్లారు. ఆదివారం సీఎంతో ఆయన మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ప్రస్తుతం వీరి భేటీ రాష్ట్ర రాజకీయ వర్గల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా సీఎం రేవంత్ ను కలవడం వెనుక అంతర్యం ఏంటని రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చ మొదలైంది. ఇటీవల నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సంగతి తెలిసిందే. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి... దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. అందులోనూ మాజీ మంత్రి హరీశ్ రావుకు అత్యంత సన్నిహితుడైన కొత్త ప్రభాకర్ రెడ్డి రేవంత్ అపాయింట్మెంట్ తీసుకోవడం తీవ్ర దుమారాన్ని రేపింది. ఇదిలా ఉంటే తాము మర్యాదపూర్వకంగానే సీఎంను కలిసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వడంతో అనుమానాలకు ఫుల్ స్టాప్ పడింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సింగిల్ గా సీఎం కలవడం ఇంటరెస్టింగ్ గా మారింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అగ్ర నాయకులు కేటీఆర్, హరీశ్ రావు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్కార్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరిపేందుకు రెడీ అయ్యారు. అక్రమాలు నిజమని తేలితే బీఆర్ఎస్ నాయకులు జైలుకే అంటూ మంత్రులు, కాంగ్రెస్ నేతలు స్పష్టం చే

మిగతా 2 లో




# అందుకే రాజీనామా చేశా..
## బిహార్ సీఎం పదవికి నితీశ్ కుమార్ రాజీనామా!

దేశ రాజకీయాల్లో మరో కీలక మలుపు! 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విపక్ష ఇండియా కూటమికి పెద్ద ఎదురుదెబ్బ. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఊహాగానాలను నిజం చేస్తూ.. బిహార్ సీఎం పదవికి రాజీనామా చేశారు జేడీయూ అధినేత నితీశ్ కుమార్. ఆదివారం ఉదయం.. పట్నాలో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ వద్దకు వెళ్లి.. తన రాజీనామాను సమర్పించారు. ఫలితంగా.. ఆ రాష్ట్రంలో జేడీయూ ఆర్‌జేడీ మధ్య 2022లో ఏర్పడిన మహాఘట్‌బంధన్ ప్రభుత్వానికి ముగింపు పడింది. నితీశ్ కుమార్.. మరికొన్ని గంటల్లో ఎన్‌డీఏలో చేరి బీజేపీతో కలిసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు.




## రేషన్ కార్డుదారులకు అలర్ట్
# ఈకేవైసీ గడువు పెంపు

**జయభేరి, హైదరాబాద్ :**
రేషన్ కార్డు ఈకేవైసీ తుది గడువు సమీపించిన వేళ తెలంగాణ సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి చివరి వరకు గడువు పొడిగించింది. రేషన్ కార్డుదారులకు అలర్ట్ ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఈకేవైసీ గడువుపై కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 31వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో... ఈ సమయాన్ని ఫిబ్రవరి చివరి వరకు పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ పౌరసరఫరాలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. చాలా రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం... ఫిబ్రవరి నెలాఖరు వరకు సమయాన్ని పెంచింది. ప్రస్తుతం తెలంగాణలో కూడా రేషన్ కార్డుల ఈకేవైసీ 75.76 శాతం పూర్తి అయింది. గడువు పెంచిన నేపథ్యంలో... ఫిబ్రవరి నెలాఖరుకల్లా వంద శాతం పూర్తి చేయాలని పౌర సరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.
గత రెండు నెలలుగా రేషన్ షాపుల్లో డీలర్లు ఈకేవైసీ అప్డేట్ చేస్తున్నారు. కేవైసీ అప్డేట్ కోసం ఆధార్ ధ్రువీకరణ, వేలిముద్రలను సేకరిస్తున్నారు. రేషన్ కార్డుకు ఆధార్ లింక్ చేయకపోతే

మిగతా 2 లో

# కళ్లలో కారం చల్లి..
# గొడ్డలితో నరికిన అన్న



**జయభేరి, సంగారెడ్డి :**
సంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుంది. భూమి విషయంలో నెలకొన్న తగాదాలో సొంత తమ్ముడిని హత్య చేశాడు అన్న. అంతేకాదు అడ్డొచ్చిన తండ్రిపైన కూడా గొడ్డలితో దాడి చేయగా... అతను ప్రాణప్రాయస్థితిలో ఉన్నాడు. మానవ సంబంధాలు మంట కలుస్తున్నాయి.. చిన్న చిన్న విషయాలకే, అన్న తమ్ములు ఒకరినొకరు కొట్టుకొని తల్లి తండ్రుల కళ్ల ముందే చనిపోతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఇలాంటి విషాద సంఘటన.. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలంలో కంబాలపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. తండ్రికి చెందిన 14 గుంటల భూమిని ఎవరు సాగు చేసుకోవాలి అనే విషయంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య తగాదా చోటు చేసుకుంది. ఇందులో తమ్ముడు ప్రాణాలు కోల్పోగా... తండ్రి కొనప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నాడు. కంబాలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రయ్య (65) కు కుమ్మరి ఆంజనేయులు (43), కుమ్మరి ప్రభు (46) అనే ఇద్దరు

మిగతా 2 లో


# మ్యాట్రిమోనీ సైట్ లో మహిళలకు ఎర
### వైద్యుడిగా చలామణీ అవుతూ లక్షల్లో టోకరా



**జయభేరి, హైదరాబాద్:**
మ్యాట్రిమోనీ సైట్ లో ఫేక్ ప్రొఫైల్ తో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. డాక్టర్ అని చెప్పుకుంటూ మహిళలను మోసం చేస్తున్నాడు నిందితుడు. ఓ మహిళ అతడికి సాయం చేస్తుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు విజయవాడలోనే తాడేపల్లి అపర్ణ టవర్స్ లో నివాసం ఉంటున్న వ్యక్తి మద్దుగారి చంద్రకాంత్, ఏ2 గా నట్ట భవాని అలియాస్ ముద్దుగారి భవానిగా గుర్తించిన పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. మ్యాట్రిమోనీ ఫ్రాడ్ కేసును దర్యాప్తులో వారు చేసిన మోసాలను పోలీసులు గుర్తించారు. ఓ మహిళా ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల బండారం బయటపెట్టారు.
సదరు మహిళా తెలుగు షాదీ డాట్కామ్ యాప్ లో నిందితుడు చంద్రకాంత్ ను కలిసింది. డిసెంబర్ 2023 తర్వాత వాట్సాప్ లో వీరు కమ్యూనికేషన్ కొనసాగించారు. చంద్రకాంత్ డాక్టర్ గా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో పనిచేస్తున్నానని... బ్యాంకు ఖాతాలో ఆదాయపు పన్ను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆమెకు వివరించాడు. నకిలీ ఎస్బీఐ ఏటీఎం స్లిప్పులను చూపిస్తూ చంద్రకాంత్ మాయమాటలు చెప్పడమే కాకుండా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్మాణంలో ఉన్న ఓ ఆసుపత్రి చిత్రాలు చూపించి మహిళను నమ్మించాడు. ఆ తరువాత ఆదాయ

మిగతా 2 లో

# లుక్ ఈస్ట్ పై రియల్ ఫోకస్



**జయభేరి, హైదరాబాద్, జనవరి 20:**
గ్రేటర్ హైదరాబాద్ నగరం నలువైపులా విస్తరిస్తుంది. గడచిన రెండు దశాబ్దాలుగా వెస్ట్ జోన్లో భారీ అభివృద్ధి చూసిన రియల్ ఎస్టేట్ ఇప్పుడు ఈస్ట్జోన్ వైపు చూస్తోంది. 'లుక్ ఈస్ట్' పేరుతో ప్రభుత్వం చూపిన చొరవతో రియల్ సంస్థలు అటువైపు ఫోకస్ చేశాయి. ఇప్పటికే పెరిగిన రోడ్ కనెక్టివిటీకి తోడు ఎయిర్ పోర్టు మెట్రో అలైన్మెంట్ ఇటు తిరగడంతో ఈస్ట్ జోన్ దశ తిరగబోతోంది. స్థిరాస్తి పెట్టుబడులకు గ్రేటర్ ఈస్ట్ జోన్ మంచి సెంటర్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో ఓ ఇల్లు కొనుగోలు చెయ్యాలనేది సగటు సామాన్యుడి కల. అద్దె ఇంట్లో ఉండలేక.. ఆ అవస్థలు పడలేక అప్పు చేసైనా, బ్యాంకు లోన్ తీసుకునైనా ఓన్ హౌస్ కొనాలనుకుంటున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇల్లు లేదా ఇంటి స్థలం కొనుగోలు చేయడం లక్షల రూపాయలతో కూడిన

మిగతా 2 లో



# కాంగ్రెస్ పార్టీకి అజారుద్దీన్ గుడ్ బై

**జయభేరి, హైదరాబాద్, జనవరి 28:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక ముస్లిం నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొన్న జరిగిన ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అజారుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ చేతిలో పరాజయం పాలయ్యారు. సుమారు 16 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలైన అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ ఇచ్చి

మిగతా 3 లో

## 16ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం
# బంధువులే నిందితులు




16ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చింది. ఆమె గర్భం దాల్చింది. మామ, అతని కొడుకే నిందితులు. ఓ 16ఏళ్ల బాలిక.. రెండు నెలల గర్భవతి అని తెలిసింది. బాలిక మామ, అతని కుమారుడు.. గత కొంత కాలంగా ఆమెను రేప్ చేయడంతో గర్భం దాల్చింది. స్థానికంగా నివాసముంటున్న ఓ కుటుంబంలో ఓ 16ఏళ్ల బాలిక ఉంది. కాగా.. గతేడాది అక్టోబర్‌లో.. బాలిక మామ, ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత, అతని కొడుకు కూడా ఆమెను రేప్ చేశాడు. అప్పటి నుంచి.. ఆమెపై అనేకమార్లు అత్యాచారానికి

మిగతా 2 లో

ప్రభాత జయభేరి jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## అందుకే రాజీనామా చేశా..

నితీశ్ కుమార్.. ఇలా ప్రభుత్వాన్ని పడగొట్టి, వేరే కూటమిలో చేరడం దశాబ్ద కాలంలో ఇది 5వసారి! గత బిహార్ ఎన్నికల తర్వాత.. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ కమలదళంతో విభేదాల కారణంగా 2022లో ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చి.. విపక్ష ఆర్‌జేడీతో చేతులు కలిపారు. మహాఘట్‌బంధన్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చి, సీఎం అయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా విపక్షాలు పావులు కదిపాయి. 'ఇండియా' పేరుతో కూటమిని ఏర్పాటు చేశాయి. అందులో కీలక నేతల్లో ఒకరు నితీశ్ కుమార్. ఇంకా చెప్పాలంటే.. కూటమి ఏర్పాటులో ఆయనదే కీలక పాత్ర అని రాజకీయ నిపుణులు అంటూ ఉంటారు. అలాంటిది.. ఇటీవలి కాలంలో కూటమితో ఆయనకు విభేదాలు ఏర్పడ్డాయని ఊహాగానాలు జోరుగా సాగాయి. ఇండియా కూటమికి తాను కన్వీనర్‌గా అవ్వాలని ఆయన భావించారు. అదే జరిగి ఉంటే.. ఎన్నికల్లో గెలిస్తే.. ప్రధాని కూడా అయ్యే అవకాశం ఉండేది. కానీ అందుకు కాంగ్రెస్ ఒప్పుకోలేదని రూమర్స్ వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా.. కాంగ్రెస్‌పై అసంతృప్తి కారణంగా.. కూటమి నుంచి తప్పుకోవాలని నితీశ్ కుమార్ భావించారట.

ఈ నేపథ్యంలో.. ఆదివారం ఉదయం బిహార్ సీఎం పదవికి రాజీనామా చేశారు నితీశ్ కుమార్. "సీఎం పదవికి రాజీనామా చేసి, ఈ ప్రభుత్వాన్ని ముగించాను. నాకు అన్ని వైపుల నుంచి సూచనలు వస్తున్నాయి. గతంలో ఓ కూటమితో తెగదెంపులు చేసుకుని, ఇందులోకి వచ్చాను. కానీ ఇక్కడా పరిస్థితులు బాగాలేవు. అందుకే రాజీనామా చేశాను. మంత్రులు కలుస్తాము. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటాము," అని.. రాజీనామా అనంతరం మాట్లాడారు నితీశ్ కుమార్. "నేను కుటమి కోసం పనిచేశాను. కూటమి ఏర్పడేలా చర్యలు తీసుకున్నాను. కానీ ఎవరు ఏ పని చేయడం లేదు," అని విపక్ష ఇండియాపై పరోక్షంగా విమర్శలు చేశారు నితీశ్ కుమార్. ఒకప్పుడు.. అద్భుత పాలనతో మంచి పేరు తెచ్చుకున్న నితీశ్ కుమార్.. ఇప్పుడు ప్రభుత్వాలను కూలగొట్టి, అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు కూటములు మరుతూ.. వార్తల్లో నిలుస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## కాంగ్రెస్ లో చేరికపై క్లారిటీ

స్తున్నారు. ఈ క్రమంలో వీరి భేటీ ప్రాధాన్యత సంచరించుకుంది.

అయితే తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. తన నియోజకవర్గం రాజేంద్రనగర్, శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ, బహదూర్ గూడా, ఘన్సిమియా గూడా గ్రామాలలో ఉన్న భూసమస్యలు పరిష్కారం చూపాలని అలాగే నియోజకవర్గం అభివృద్ధికి ప్రతేక నిధులు మంజూరు చేయాలని కోరేందుకు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యాయని ప్రకాష్ గౌడ్ అన్నారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ప్రకాష్ గౌడ్ అన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీని వీడాలనుకునే వారు వెళ్లొచ్చని....వారి స్థానంలో తాము కొత్త నాయకులను తయారు చేస్తామని అన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయలేదు. రైతుబంధు కింద వారం రోజుల్లోనే రూ. 7,500 కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. తెలంగాణ తెచ్చింది గులాబీ జెండానే. పోయింది అధికారం మాత్రమే...పోరాట పటిమ కాదన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించడంలో కేసీఆర్ కంటే పదునైన గొంతు ఈ దేశంలో లేదని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని ఆయన దిల్లీ మేనేజ్‌మెంట్ కోటా సీఎం అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా? తెలంగాణ రాకుంటే సీఎం, డిప్యూటీ సీఎం పదవులు మీకు దక్కేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పలికేవన్నీ ప్రగల్భాలే....ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకు రోజుకో అవినీతి కథ అల్లుతున్నారన్నారు. ఇక్కడ అవినీతి....అక్కడ అవినీతి అని కథలు చెబుతున్నారు. అధికారం కాంగ్రెస్ చేతుల్లోనే ఉంది....అవినీతి జరిగితే బయటకు తియ్యండన్నారు. అవినీతి జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటే వదిలిపెట్టం అని హెచ్చరించారు.అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ కూడా నమ్మలేదన్నారు. డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కేసీఆర్ చెప్పిందే నిజమైందని ప్రజలు భావిస్తున్నారాన్నారు. ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అయ్యాయన్నారు. ఫ్రీ బస్సు పథకంతో బస్సుల్లో యుద్ధాలు జరుగుతున్నాయన్నారు. ఏదైనా పథకం తెస్తే ఆలోచించి తేవాలన్నారు. గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాల పురాణమేనని విమర్శించారు. శ్వేతపత్రం పెడితే... ధీటుగా జవాబిచ్చామన్నారు. కేసీఆర్ ప్రతిపక్షంలో ఉంటేనే పవర్ ఫుల్‌అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయని ఆరోపించారు. సిరిసిల్ల నేతన్నలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## రేషన్ కార్డుదారులకు అలర్ట్

వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉచితంగా రేషన్ అందిస్తోంది. అయితే బోగస్ రేషన్ కార్డులను ఏరివేతకు రేషన్ కార్డుతో ఆధార్ నంబర్‌తో లింక్ చేయాలని నిర్ణయించింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. చాలా పాత కార్డుల్లో చనిపోయిన వాళ్ల పేర్లు అలాగే ఉన్నాయి. దీంతో రేషన్ సరుకులు పక్కదారి పడుతున్నాయి. వీటికి చెక్ పెట్టేలా ఈకేవైసీ ప్రక్రియను తెరపైకి తీసుకొచ్చారు. కుటుంబంలో ఎంతమంది లబ్ధిదారులు ఉంటే వారంతా కూడా ఈకేవైసీ చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకోనుంది. అయితే ఈకేవైసీ పూర్తి అయిన తర్వాత... లబ్ధిదారుల విషయంలో మరింత స్పష్టత రానుంది. ఈ డేటాను కూడా పరిగణనలోకి తీసుకోనుంది సర్కార్. ఈ ప్రక్రియ పూర్తికాగానే... కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయనుంది.

ఈకేవైసీ అప్డేట్ ఎలా?

రేషన్ కార్డు ఈకేవైసీ అప్డేట్ చేసుకోవడానికి రేషన్ కార్డులోని కుటుంబ యజమానితో పాటు కుటుంబ సభ్యులందరూ... రేషన్ షాపు వద్దకు వెళ్లి ఈ పాస్ మిషన్‌లో వేలిముద్రలు వేయాలి. వేర్వురుగా రేషన్ కార్డు షాప్ కు వెళ్తే ప్రాసెస్ చేయరు. వేలిముద్రలు వేసిన అనంతరం లబ్దిదారుల ఆధార్ కార్డు నంబర్, రేషన్ కార్డు నంబర్ ఈపాస్ లో డిస్‌ప్లే అవుతుంది. ఈపాస్ మిషన్ లో గ్రీన్ లైట్ వచ్చి ఈకేవైసీ అప్డేటేడ్ అని వస్తుంది. ఒకవేళ రెడ్ లైట్ ఆన్‌లో ఉంటే లబ్దిదారుడి రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు సరిపోలడం లేదని అర్థం. దీంతో ఆ రేషన్ కార్డును తొలగిస్తారు. రేషన్ కార్డులో పేర్లు ఉన్న వారంతా ఒకేసారి ఈకేవైసీ అప్డేట్ చేయించుకోవాలి.

## మహిళలకు ఎర

పన్ను సమస్యలు పరిష్కారానికి అప్పుగా రూ.6 లక్షలు కావాలని.. కొద్ది రోజుల్లోనే తిరిగి ఇస్తానని ఆమెకు మాయమాటలు చెప్పాడు. దీంతో ఆ మహిళా తన స్నేహితుల వద్ద అప్పు చేసి చంద్రకాంత్ కు రూ.6 లక్షలు అందించింది. కొద్ది రోజులు ఆమెతో ఫోన్ లో కమ్యూనికేషన్ కొనసాగించిన చంద్రకాంత్ ఆ తర్వాత ఆమెతో మాట్లాడడం పూర్తిగా మానేశాడు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన మహిళ... చంద్రకాంత్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదిలా ఉంటే....2021 లో ఓ మహిళతో చంద్రకాంత్ కు పరిచయం ఏర్పడింది. ఆమెకు ఆన్లైన్ లో నట్టా భవాని అనే పేరు పెట్టారు. ఆ తర్వాత ఇద్దరు కలిసి నేరాలకు పాల్పడడం ప్రారంభించారు. భవాని పేరిట చంద్రకాంత్ అనేక బ్యాంక్ ఖాతాలు తెరిచాడు. 2023 నవంబర్ లో చంద్రకాంత్ షాది డాట్ కాం యాప్ లో నకిలీ ప్రొఫైల్ నమోదు చేసుకున్నాడు. వైద్య వృత్తిలో ఉంటూ తాను ఉన్నత స్థాయిలో ఆర్థికంగా ఎంతో ఎదిగానని....వ్యాపారవేత్తగా కూడా చెప్పుకుని అనేకమంది మహిళలను సంప్రదించాడు. ఇందు, దివ్య ,మౌనిక అనే ముగ్గురికి కూడా ఆదాయపు పన్ను సమస్యలు అని చెప్పి వారిని కూడా చంద్రకాంత్ మోసం చేసి ఆ డబ్బును భవాని ఖాతాకు బదిలీ చేశాడు.ఈ క్రమంలోనే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మొబైల్ షాప్ యజమానిని కూడా మోసం చేశారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల్లో వీరిపై అనేక కేసులు నమోదు అయ్యాయి.

### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# రాజ్యాంగ స్ఫూర్తికి తిలోధకాలు...!?

**గణతంత్ర దినోత్సవం జరుపుకున్న తర్వాత దాని యొక్క ప్రాముఖ్యతను రాజ్యాంగం స్ఫూర్తిని తెలుసుకోవాలని సదుద్దేశంతో మరొక కథనాన్ని అందిస్తున్నాం... రాజ్యాంగపు నిర్మాతలు ఆశించిన ఉద్దేశం ఏమిటి!? స్వేచ్ఛ సమానత్వం న్యాయం సౌభ్రాతృత్వం 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో అందరికీ అందాయా!? జమీందారీ భూస్వామ్య పాతతర పోకడలు మళ్లీ పునరావృతం అవుతున్నాయా!? అనే విషయాలపై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ....**




జయభేరి, హైదరాబాద్ :

రాజ్యాంగ స్ఫూర్తికి ఆశయానికి దేశ పౌరులందరూ లోబడి పని చేయాలి.. రాజ్యాంగం ఆశయాలు ఉద్దేశాలు రాజ్యాంగం యొక్క ఆత్మలాంటిది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో వర్ణించాడు.. నిజానికి చెప్పాలంటే రాజ్యాంగంలో నాలుగు పాదాలు ఉంటాయి.


మొదటిది స్వేచ్ఛ 42 వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్వేచ్ఛ మత స్వేచ్ఛ ఆర్థిక స్వేచ్ఛ ఇలా వ్యక్తి యొక్క స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రాదేశిక సూత్రాలలో మొదటిగా స్వేచ్ఛ గురించి రాజ్యాంగంలో విధివిధానాలతో పూర్తిగా లిఖించబడి ఉంది... కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారత వనిలో ఈ స్వేచ్ఛ ప్రతి వ్యక్తికి సమానంగా అందుతుందా అనేది మనం ఆలోచించాలి.. రెండవదిగా సమానత్వం.. సమానత్వం మనుషుల్లో ఏకం కావాలని గణతంత్ర దినోత్సవ తర్వాత ఒక చట్టాన్ని చేసుకొని ఆ చట్టం ప్రకారం లోబడి పని చేస్తున్న నేటి వరకు సమానత్వం లేక వర్గీకరణ అసమానతలు కులం అంటూ విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయ పార్టీలు ఉన్నన్ని రోజులు సమానత్వం రాజ్యాంగంలోనే తప్ప సమాజంలో లేదు అనేది ఒక వాదన బలంగా వినబడుతోంది..

మూడవది న్యాయం.. ఇక న్యాయం విషయానికొస్తే దీంట్లో సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయం అనేది కచ్చితంగా ఇవ్వాలి అని మనకు రాజ్యాంగం చెబుతోంది.. కానీ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఇంకా పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.. రాజకీయంగా అగ్ర కులాల వాళ్లే అధిక ధన సంపన్నులే రాజకీయాల్లో అధికారాలను అనుభవిస్తున్నారు... పేరుకే ఎస్సీ సామాజిక వర్గాలుగా ఏర్పాటైన తరువాత ఆయా నియోజకవర్గాల్లో ఎస్సీలు ఎమ్మెల్యేలుగా ఉన్న వారిని నియంత్రించే ముఖ్యమంత్రి స్థానంలో ఆధిపత్య కులాలు ఉండడం వల్లనే దొరల పాలన భూస్వామ్య వ్యవస్థ పాలన మళ్లీ పునరావృతం అవుతూనే ఉన్నాయి... ఇక ఆర్థిక స్వేచ్ఛ ఇది ఎప్పటికి నెరవేరుతుందో ఎవరికి అర్థం కాదు.. ఎందుకంటే రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి అలవి కానీ హామీలను పథకాలను ప్రజలకు అందిస్తూ వ్యక్తి యొక్క ఆర్థిక స్వేచ్ఛను హరించేస్తున్నారు.. కేవలం ప్రజలు తమ స్వశక్తిని నమ్ముకోక ప్రభుత్వం అందించే పథకాలపై పరుగులు తీస్తున్నారు... ఇది పూర్తిగా వ్యక్తి యొక్క న్యాయ స్వేచ్ఛను పాడుచేసినట్టే అవుతుంది..

1975 నుండి రాజ్యాంగ ప్రవేశికను ఏర్పాటుచేసిన న్యాయవ్యవస్థలు ఆ లక్ష్యాన్ని ఊటంకిస్తూనే ఉన్నాయి.. అలాగే న్యాయం కోసం సివిల్ కోర్టులో పోలీస్ స్టేషన్లో సమాజంలో ఇంకా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది అని చెప్పడానికి సిగ్గు పడుతున్నాను... ఇక నాలుగోది సౌభ్రాతృత్వం అంటే వ్యక్తిగత గుర్తింపు హుందాతనం గౌరవంగా జీవించడం ఇలాంటివి 75 ఏళ్ల భారత స్వాతంత్రంలో ఆశించినంత మేర లేదు కానీ ఇంకా సౌభ్రాత్రుత్వం సమాజంలో సరిగా లేదు అని చెప్పక తప్పదు...

మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం విభిన్న మతాలు విభిన్న కులాలు విభిన్న ప్రాంతాలు విభిన్న భాషలు ఇలా 75 ఏళ్ల నుంచి ఒకే రాజ్యాంగం కింద ఉండడం మనందరికీ గర్వకారణం... ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య దేశాలు ఎన్ని ఉన్నా భారతదేశం విలక్షణమైన దేశంగా గుర్తింపు తెచ్చుకుంది... కానీ ఇక్కడ ఇవే రాజకీయ పార్టీలు కులం పేరుతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ రాజ్యాంగం యొక్క ఆత్మను నాశనం చేస్తున్నాయి.. 2000 సంవత్సరంలో m m వెంకటాచలయ్య కొన్ని సూత్రాలను అమలు చేశారు అవి పరిగణలోకి రాలేకపోయాయి. నిజానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలు రాజ్యాంగానికి లోబడి కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పుడున్న రాజకీయాలు లక్ష్యాలు వేరు ఆశయాలు వేరు ఉద్దేశాలు వేరు... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై ఆధిపత్యాన్ని చలాయించడానికి ప్రయత్నిస్తున్నారు.. అలాగే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉనికిని చాటుకోవడానికి రాజ్యాంగపరంగా కావలసిన హక్కులను వినియోగించుకుంటూ తమ వీధిని తాము మరిచిపోతూ రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలిస్తున్నారు.. ఉదాహరణకి ఒక రాజకీయ పార్టీ దీర్ఘకాలికంగా అధికారం కోసం ప్రయత్నించడమే.. ఇలా చేయడం వల్ల ప్రజాస్వామ్యం మనుగడకు చెంపపెట్టుగా మారుతుంది.. అధికారం కోసం అయితే రాజ్యాంగం పూర్తిగా దెబ్బతింటుంది...

రాజ్యాంగంలో పార్లమెంటరీ విధానం శాసన కార్య నిర్వహణ వర్గ విధానం ఇలా స్వతంత్రంగా పనిచేయాలని రాజ్యాంగం మనకు సూచిస్తుంది.. కానీ ఇవి స్వతంత్రంగా పనిచేస్తున్నాయా లేదా అనేది మనమే ఆలోచించాలి.. అధికారం విభజనలో న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థ ఈ రెండు వర్గాల నుంచి పాలన అధికారం కోసం వైరుధ్యాల మధ్య పోటీ తత్వం పెరిగి ప్రజాస్వామ్యకమైనదిగా దేశం అపనిందల పాలవుతుంది... న్యాయ వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోతే ప్రజాస్వామ్యమైనదిగా ప్రజాస్వామ్యం కనిపిస్తుంది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు... 1975 1980 ఈ మధ్యకాలంలో న్యాయవ్యవస్థ ధర్మాస వ్యవస్థ ఆమోదించబడి ఆదేశిక సూత్రాలను అమలు చేశాయి... ఇక రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటదంగా మారేది ఎన్నికల కమిషన్..




**రాజ్యాంగానికి హృదయం తన స్టేట్మెంట్ ఇచ్చినప్పటికీ న్యాయవ్యవస్థలో కొన్ని మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చిన అనుమానం లేదు.. ఎందుకంటే 10 లక్షల మందికి 50 మంది జడ్జీలు నియమించాలి. ఉన్నత న్యాయస్థానాలలో మన దగ్గర 18 మంది న్యాయమూర్తులు ఉన్నారు. దీనివల్ల ఏకకాలంలో కేసులను తీర్పు తీయాలి అని అంటే చాలా కఠిన తరం అయిపోతుంది...**

భారతదేశంలో ఎన్నికల కమిషన్ అసలు ఉందా లేదా అనే అనుమానాల మధ్య టిఎన్ శేషన్ ఎన్నికల అధికారిగా పని చేసినన్ని రోజులు ఎన్నికల సంఘం యొక్క అధికారాలను ఉన్నది ఉన్నట్టుగా రాజ్యాంగబద్ధంగా అధికారాన్ని కొనసాగించారు... ఎన్నికల కమిషన్ గా పనిచేసిన అన్ని రోజులు టిఎన్ స్టేషన్ విధి విధానాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు... నిజానికి ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ పార్టీకి మొగ్గు చూపకుండా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి అలా వ్యవహరిస్తున్నాయా లేదా అనేది మనకి మనమే ప్రశ్న వేసుకోవాలి... ఎన్నికల సంఘానికి కొన్ని అధికారాలను ఇవ్వడానికి రాజ్యాంగ సవరణ అవసరం. అన్ని రంగాల అభివృద్ధికి బ్యాలెన్స్ సమానత్వానికి భారత రాజ్యాంగం ప్రాదేశిక సూత్రాలలో స్పష్టంగా తెలియజేసింది... కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ఆయా రాజకీయ పార్టీలు అధికారాన్ని చేసి ఎక్కించుకున్న తర్వాత ఉత్తర భారతదేశం దక్షిణ భారతదేశ ఇలా విభజించి ఏకపక్షంగా వ్యవహరిస్తూ కేవలం ఉత్తర భారత దేశానికే ఎక్కువగా ఆర్థిక నిధులను కేటాయిస్తూ దక్షిణ భారతదేశ లో ఉన్న ఆయా రాష్ట్రాలను పక్కన పెడుతూ ఉండడం ఇది సరైన పద్ధతి కాదు... ఇలా చేయకుండా ఉండడానికి నాడు ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని ప్రాంతాల రాష్ట్రాల అభివృద్ధికి పనిచేయాలని నిర్దేశించుకున్నప్పటికీ గత పది సంవత్సరాల నుండి ప్రణాళిక సంఘం యొక్క ఉద్దేశాలు ఆశయాలు గాలికి వదిలేశారు... దీని స్థానంలో నీతి ఆయోగ్ ను తీసుకువచ్చి ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానం రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలు ఇవ్వడమే...

రాజ్యాంగానికి హృదయం తన స్టేట్మెంట్ ఇచ్చినప్పటికీ న్యాయవ్యవస్థలో కొన్ని మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చిన అనుమానం లేదు.. ఎందుకంటే 10 లక్షల మందికి 50 మంది జడ్జీలు నియమించాలి. ఉన్నత న్యాయస్థానాలలో మన దగ్గర 18 మంది న్యాయమూర్తులు ఉన్నారు. దీనివల్ల ఏకకాలంలో కేసులను తీర్పు తీయాలి అని అంటే చాలా కఠిన తరం అయిపోతుంది... అలాగే జడ్జిలు తక్కువగా ఉండటం వల్ల కఠినతరమైన కేసులలో తీర్పు తీర్చడానికి జడ్జి చాలా తీర్పును రాయాల్సి ఉంటుంది కాబట్టి కొన్ని కేసుల్లో అన్యాయం జరిగే అవకాశం కూడా లేకపోలేదు... మొత్తానికి భారతదేశ రాజ్యాంగం అమలుకు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్న మనం రాజ్యాంగ స్ఫూర్తికి తెలవదాకాలిస్తున్నామా అనే విషయాన్ని ఒక్కసారి అందరూ ఆలోచించి దేశ సార్వ బహుమతికత్వాన్ని కలిగి ఉన్న భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తికి ఆటంకం కలిగించకుండా అన్ని వర్గాల ప్రజలు సామాజిక ఆర్థిక న్యాయ సమానత్వ సౌభ్రత్వ స్వేచ్ఛను కలిగి ఉండేలా రాజ్యాంగం ఆదేశించినప్పటికీ ఆ విధంగా పరిపాలన కొనసాగిస్తున్న ఆయా రాజకీయ పార్టీల వ్యవహార శైలి తీరు మారకపోతే రాజ్యాంగ స్ఫూర్తిగా తిలోదకాలు ఇస్తున్నట్టే....



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## గొడ్డలితో నరికిన అన్న

కుమారులు ఉన్నారు. తనకున్న వ్యవసాయ భూమిని, వారిద్దరికి కూడా సమానంగా పంచిచ్చిన తండ్రి, తన కోసం 14 గుంటల భూమి ఉంచుకున్నాడు. అయితే, ఈ భూమిని ఎవరు సాగు చేయాలనే విషయం పైన, సోదరులిద్దరికి తరచుగా గొడవలు జరుగుతున్నాయి. తల్లి తండ్రులిద్దరూ కూడా... చిన్న కొడుకైనా ఆంజనేయులు వైపు ఉండటంతో ప్రభుకి తల్లి తండ్రులపైనా, తమ్ముని పైన తీవ్ర ద్వేషం పెంచుకున్నాడు. యాసంగి పంటని వేయటానికి... శనివారం మధ్యాహ్నం తన తండ్రికి చెందిన భూమిని దున్నుతున్న ఆంజనేయులిని అన్న ప్రభు అడ్డుకున్నాడు.

ఈ విషయమే ఇంటి దగ్గర భార్యతో, తండ్రితో చెపుతూ, రాత్రి అన్నం తింటున్నాడు ఆంజనేయులు. ఇంతలోనే ప్రభు, తన భార్య, కొడుకుతో కలిసి ఒక గొడ్డలి, కట్టే, కారం తీసుకొని బూతులు తిట్టుకుంటూ ఇంటిలోకి దూసుకువచ్చారు. ప్రభు భార్య ఆంజనేయులు కండ్లలో కారం చల్లగా... ఆంజనేయులు పైన గొడ్డలితో విచక్షణ రహితంగా దాడికి దిగాడు భర్త ప్రభు. అడ్డుకోబోయిన తన తండ్రిని కూడా గొడ్డలితో నరికాడు. ప్రభు భార్య, కొడుకు ఇద్దరు కూడా వారిపైన కట్టెలతో దాడి చేసారు. ఈ దాడిలో ఆంజనేయులు రక్తపుమడుగులో అక్కడికక్కడే కుప్పకూలాగా, తీవ్ర గాయాలపాలయిన చంద్రయ్యని స్థానికులు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొని, హుటహుటిన అక్కడికి చేరుకున్న సదాశివపేట పోలీసులు ప్రభు, తన భార్య, కొడుకుని అదుపులోకి తీసుకున్నట్టు తెలుసింది. ఆంజనేయులు పనిచేస్తేనే తమ కుటుంబానికి పూట గడుస్తుందని, అతను చనిపోవటంతో ఇద్దరు పిల్లలు, భార్య దిక్కులేనివారయ్యారని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటన గ్రామంలోసంచలనంగా మారింది.

## బంధువులే నిందితులు

ఒడిగట్టారు. ఈ విషయం ఎవరికైనా చెబితే, చంపేస్తామని బెదిరించింది. అందుకే.. ఆ బాలిక ఎవరికి చెప్పలేదు. లోలోపల నరకం అనుభవించింది. ఇదిలా ఉండగా.. కొన్ని రోజుల క్రితం, బాలిక ఆరోగ్యం దెబ్బతింది. ఆమె రెండు నెలల గర్భవతి అని తేలింది. ఏం జరిగింది? అని కుటుంబసభ్యులు ప్రశ్నించగా.. తొలుత ఆమె చెప్పలేదు. కానీ చివరికి.. ఆమె తనపై జరిగిన రేప్‌ను వివరించింది. కాగా.. కుటుంబం పరువు పోతుం దన్న ఆలోచనతో.. అబార్షన్ కోసం బాలికను ఆ సుపత్రికి తీసుకెళ్లారు కుటుంబసభ్యులు. ఆమెకు అబార్షన్ చేయించారు. శుక్రవారం నాడు బాలిక.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యింది. ఆ తర్వాత.. ఆమె సోదరుడు పోలీస్ స్టేషన్‌కి వెళ్లాడు. తన సోదరిపై జరిగిన రేప్ ఘటనను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై బాలిక స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు.. ఆమె మామ, అతని కొడుకుపై పోక్సో సహా ఇతర చట్టాలపై కేసు నమోదు చేసుకున్నారు. వారిని అరెస్ట్ చేసేందుకు వెళ్లగా.. అప్పటికే పారిపోయారు. ప్రస్తుతం వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. "బాధిత బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించాము. రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నాము. నిందితుల కోసం గాలింపు చర్యలు సైతం చేపట్టాము. త్వరలోనే వారిని పట్టుకుంటాము. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది," అని పోలీసులు వెల్లడించారు.

## రియల్ ఫోకస్

వ్యవహారం. దీంతో హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడ తక్కువ ధరకు భూమి దొరుకుతుంది.? ఎక్కడ పెట్టుబడి పెడితే ఆ సొమ్ముకు మంచి రిటర్న్స్ వస్తాయి అని ఆలోచిస్తున్నారు జనం. అంతే కాకుండా భవిష్యత్తుకు మంచి భరోసా ఉంటుందా.?లేదా.? అనే కోణంలో ప్లాన్ చేస్తున్నారు.మాదాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మణికొండ, నార్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు వెస్ట్ జోన్లో రియల్ ఎస్టేట్ డెవలప్ అయ్యింది. అనేక నివాస వాణిజ్య సముదాయాలు, ఐటీ సంస్థలు వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న భూముల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయి. అక్కడ కొనే పరిస్థితి లేదు. సేల్కు అందుబాటులో ప్లాట్లు లేవు. ఇప్పుడు ఫోకస్ అంతా ఈస్ట్కు మళ్లింది. రానున్న భారీ ప్రాజెక్టులు, అందుబాటులో విశాల స్థలం, మంచి మౌలిక వసతులు కలిగిన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి గుడ్ ఆప్షన్గా ఈస్ట్ సిటి మారిందని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హైదరాబాద్ తూర్పు భాగంలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు తీసుకువచ్చేలా ప్రభుత్వం 'లుక్ ఈస్ట్' పాలసీ తీసుకువచ్చింది. వరంగల్ హైవే వైపు ఇండస్ట్రియల్ కారిడార్ వంటి అంశాలు పరిశీలనలో ఉన్నాయి. ఉప్పల్, ఎల్బీనగర్, నాగోల్, హయత్ నగర్, పోచారం వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ అబివృద్ధికి చాలావరకు చాన్స్ ఉంది. ఉప్పల్ భగాయత్లో హెచ్ఎండిఏ డెవలప్ చేసిన ప్రాంతంలో జరుగుతున్న రియల్ డెవలప్మెంట్ ఈస్ట్ జోన్లో స్థిరాస్తికి ఉన్న డిమాండ్ను అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతాల్లో వాణిజ్యపరమైన ఆస్తులను కొనుగోలు చేసేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. వెస్ట్ జోన్తో పోల్చినప్పుడు తక్కువ ధరకు ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేకుందుకు అవకాశం ఉందని అంటున్నారు.ఇక ఈస్ట్ జోన్లో ఇప్పటికే నాగోల్, ఎల్బి నగర్ వరకు మెట్రో రైల్ అందుబాటులో ఉంది. ఉప్పల్ సమీపంలో భగాయత్ లే అవుట్, మెట్రో డిపో వద్ద వాణిజ్య సముదాయాలకు ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఎస్ఆర్డిపిలో భాగంగా అనేక జంక్షన్లు ట్రాఫిక్ ఫ్రీ అయ్యాయి. మెట్రో విస్తరణ ఇప్పుడు ఈస్ట్కు బూస్ట్ ఇవ్వబోతుంది. దీంతో లుక్ ఈస్ట్.. లుక్స్ గ్రేట్గా మారబోతుంది.

# జయవాసు కలం పేరుతో..

## కవిగా పేరు తెచ్చుకున్న ఆంగోత్ శ్రీనివాస్



**జయభేరి, ఇల్లందు :**

నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించి నిరంతర సాధనతో ఉపాధ్యాయునిగా, కవిగా అందరి మన్ననలు అందుకుంటున్న ఖమ్మం కవి "జయవాసు" కలం పేరుతో కవిగా పేరు తెచ్చుకున్న ఆంగోతు శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం అనంతసాగర్ లో వైకుంఠం, అన్నపూర్ణ దంపతులకు 1969 లో జన్మించారు.అనేక కష్టాలు ఎదుర్కొంటూ డిగ్రీ,బిఈడీ.పూర్తి చేశారు.చదువుతో పాటు ఎన్సిసి, ఆర్మీట్రైనింగ్ అకాడమీ నాగపూర్ లో శిక్షణ పొందారు. అనంతరం మంచిర్యాల సింగరేణి విద్యాలయంలో 1992 నుంచి ఉపాధ్యాయునిగా స్కౌంట్ మాస్టర్ గా తన ఉద్యోగ సేవలు ప్రారంభించారు. ప్రస్తుతం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్నారు.

**సాహితీ ప్రస్థానం**

ఆరవ తరగతి విద్యార్థి దశలోనే తనకు తోచిన పాటలు, కవితలు రాస్తూ తోటి విద్యార్థుల్లో కవిగా గుర్తింపు పొందారు. అనంతరం ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభం సాహితీ మిత్రుల చేయూతలతో విద్యార్థులకు అవసరమైన సందర్భోచిత రచనలు చేస్తూ ఉండేవారు శ్రీనివాసరావు. తెలుగు వైభవం సంస్థ హైదరాబాద్ మల్లినాథ సూరి కళ పీఠం ఏడుపాయలు వారి ద్వారా కవి మిత్ర,కవి చక్ర బిరుదులు పొందారు.తన సతీమణి జయపద్మ పేరులోని "జయ" తన పేరులోని "వాసు" కలిపి "జయవాసు" అనే కలం పేరుతో సందర్భోచితమైన కవిత్వం వ్రాస్తూ వస్తున్నారు. 2005 నుంచి పూర్తి స్థాయిగా తెలుగు సాహితి కృషిలో కొనసాగుతున్న "జయ వాసు" కవిత్వం, కథలు, వ్యాసాలు, పాటలు, వ్రాస్తూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు. సాహితీ సమావేశాల్లో పాల్గొంటున్నారు. రచనలు చేస్తూ ఔత్సాహిక సాహితీవేత్తగా అందరి మన్ననలు అందుకుంటున్న ఆయన కలం నుంచి, మూలరాయి (కవిత్వం) ఏడుపాయలు, అనే పుస్తకాలు వెలువడ్డాయి. అధ్యాపకం, సాహితీ, సృజన, సామాజిక, సాహిత్య సేవా కార్యక్రమాల్లో తనదైన సేవలు అందిస్తున్న "జయవాసు" వికాస వేదిక సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ఆయన కృషికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో పాటు, జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్, జాతీయ స్థాయిల్లో పలు సంస్థల నుంచి ఎన్నో సన్మానాలు సత్కారాలు అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో రచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- సీఐ కరుణాకర్

**జయభేరి, ఇల్లందు :**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివై ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీఐ కరుణాకర్ ఆవిష్కరించారు. సీఐని డివైఎఫ్ఐ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ విద్యా,వైద్యం కోసం, మంచి ప్రవర్తన కోసం,సమాజ మార్పు కోసం యువకులు ఎలాంటి పాత్ర పోషించాలో అందుకు తగ్గ యువకుల్ని తయారు చేసే దానికోసం డివైఎఫ్ఐ ముఖ్యపాత్ర పోషించాలని, దేశ స్వాతంత్రం కోసం సమాజ మార్పు కోసం పాటుపడిన మహనీయుల్ని స్మరించుకుంటూ ముద్రించిన క్యాలెండర్ చాలా బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో ప్రతిభ చాటిన మైనార్టీ విద్యార్థులు

**జయభేరి, ఇల్లందు :**

ఆదివారం కొత్తగూడెం లో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్ షిప్ 2024. కరాటే పోటీలలో విజయం సాధించినటువంటి ఇల్లందు మైనార్టీ స్కూల్ విద్యార్థులతో మాస్టర్ సుమ సంపత్. ఈ కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మైనార్టీ విద్యార్థులు, స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ, పిఈటి సాయి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలెపు ఆనంద్ ఆధ్వర్యంలో.. హరినాథ్ జన్మదిన వేడుకలు



**జయభేరి, ఇల్లందు :**

ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన యువ కాంగ్రెస్ నేత పెద్దినేని హరినాథ్ బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. ఇది ఇలా ఉండగా ఇల్లందు పట్టణం కు చెందిన ప్రముఖ సెల్ పాయింట్ యజమాని పాలెపు ఆనంద్ ఆధ్వర్యంలో హరినాథ్ బాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలెపు సత్యనారాయణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికకు విల్లు విద్యలో తొలిసారి స్వర్ణ పథకం



**జయభేరి, టేకులపల్లి :**

జేత్య తండా కి చెందిన పాడియా తేజస్విని గిరిజన క్రీడా అయినా విల్లు విద్యలో స్వర్ణ పథకం సాధించడం తల్లిదండ్రులు తో పాటు జేత్య తండా గ్రామ సర్పంచ్ భూక్య గంగా బాయ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్యాదల్ సింగ్ నాయక్ చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. పాడియా తేజస్వినికి శాలువా తో సన్మానించి అదేవిధంగాపేద విద్యార్థి అయిన తేజస్వినికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తండాకు చెందిన గ్రామ ప్రజలు రవి, రమేష్, రాజు, సైదు, దేవి, లక్ష్మి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రౌడీ షీటర్ మృతి

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ ఛాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాచిగూడ కి చెందిన రౌడీ షీటర్ శ్రీకాంత్ సింగ్ మృతి చెందాడు. సవేరా హోటల్ సమీపం లో అతివేగంగా వచ్చి లారీ ని ఢీ కొట్టి లారీ చక్రాల కింద పడి మృతి చెందాడు. పోలీసులు లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే కాచిగూడ నివాసి శ్రీకాంత్ సింగ్ స్థానిక పోలీసు స్టేషన్ లో రౌడీ షీటర్ గా నమోదయ్యాడు. ఇతని పై సుల్తాన్ బజార్, లేక్ పోలీస్ స్టేషన్, చైతన్యపురి పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నాయి. మృతుడి కి సోషల్ మీడియా లో మంచి ఫాలోయింగ్ వుంది. రోడ్ల పై బైక్ స్టంట్స్ చేస్తూ వాటి వీడియోలను ఇన్స్టాగ్రాం లో అప్ లోడ్ చేస్తూ వుంటాడు. మృతదేహం వద్ద నుండి ఒక సెల్ ఫోన్, ఒక కత్తి ని స్వాధీనం చేసుకున్నారు.

# కారుణ్య నియామకాల పత్రాలను అందజేయాలి

- జీఎం కు వినతిపత్రం అందజేసిన ఎఐటియుసి నాయకులు



**జయభేరి, ఇల్లందు :**

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో కారుణ్య నియామకాల పత్రాలను అందజేయాలని స్థానిక జీఎం జాన్ ఆనంద్ కి ఎఐటియుసి నాయకత్వం వినతిపత్రం అందజేశారు. అనంతరం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ..సింగరేణి లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలు అదేవిధంగా మన సింగరేణి యూనియన్ ఎన్నికల నేపథ్యంలో షుమారుగా గత 4 మాసాలుగా సింగరేణి వ్యాప్తంగా ఎంతో మంది మెడికల్ బోర్డు అన్ఫిట్ కార్మికుల పిల్లలు మరియు వివిధ ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ పోస్టుల ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులు మొత్తం షుమారుగా 600 పై చిలుకు మంది నియామక పత్రాలకోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.

ప్రస్తుతం అమలులో ఉన్న అన్ని రకాల ఎన్నికల కోడ్ లు ముగిసినప్పటికీ, మళ్లీ త్వరలో పార్లమెంటరీ ఎలక్షన్లకు సంబంధించిన షెడ్యూల్ రాబోతున్న తరుణంలో ఇంకా నియామక పత్రాలు అందకపోయే సరికి పైన తెలిపిన ఉద్యోగార్థులు అందరూ తీవ్ర దిగ్భ్రాంతి కి లోనవుతున్నారు.

అదేవిధంగా ఈ ఉద్యోగాల కొరకు ఎంతో కాలం నుండి వేచి చూస్తున్న వారంతా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కార్మికుల పిల్లలను దృష్టిలో వుంచుకొని ఎన్నో మాసాలుగా ఆలస్యం కాబడిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ద్వారా కారుణ్య నియామక పత్రాలు, వివిధ ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ నియామక పత్రాలు వెంటనే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో అభ్యర్థులందరికీ అందజేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచి సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, బ్రాంచి క్లర్క్స్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు మంచాల వేంకటేశ్వర్లు, సంజీవచారి, నూనె శ్రీనివాస్, ఎమ్ భూషనమ్, బొల్లేద్దుల శ్రీనివాస్, బానోత్ బాలాజీ, లచ్చిరామ్, ఆజ్మీరా కిషోర్, దాట్ల శ్రీకాంత్, బట్టురవి, హూసేన్ తదితరులు పాల్గొన్నారు.





## అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి అని ఆయన వ్యాఖ్యానించారు. కాప్రా డివిజన్ లో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి ప్రతి ఒక్కరూ ప్రతి 6 నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, క్షత్రియ సమాజ్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఖబర్దార్ జైపాల్ రెడ్డి రేపు నువ్వు గాంధారికి వస్తే అడ్డుకుంటాం

**జయభేరి, కామారెడ్డి, జనవరి :**

భారతీయ జనతా పార్టీ గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు CH సాయిబాబా మాట్లాడుతూ బిజెపి నాయకులు ఎం జైపాల్ రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ బిజెపి సిద్ధాంతాలు, ఆచార వ్యవహారాలను పక్కకు పెట్టి కాంగ్రెస్, BRS కార్యకర్తలను ప్రోత్సహిస్తూ పక్క పార్టీ కార్యకర్తలకు బిజెపి కార్యకర్తలకు మధ్య గొడవలు పెడుతూ రాక్షసానందం పొందుతున్నడు పార్టీ ఎన్నికలు అయిపోయిన తెల్లారి నుండి మల్ల ఎన్నికలు వచ్చేవరకు పార్టీని కాపాడే కార్యకర్తలను పక్కకు పెట్టి కేవలం ఎన్నికల కోసమే పని చేయించుకోవడానికి కాంగ్రెస్ BRS కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ దృష్టి సారించి జహిరాబాద్ ఎంపీ టికెట్ రేస్ లో ఉన్న జైపాల్ రెడ్డిని పక్కకు పెట్టి పార్టీ కోసం పనిచేసే నాయకునికి జహీరాబాద్ ఎంపీ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నం. ఈ కార్యక్రమంలో జువ్వాడి శ్రీకాంత్, మాణిక్ రావు, ప్రభాకర్ రావు, గంగి రమేష్, సతీష్, వాసు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులు కట్టడం పూర్తికాకముందే కూలిపోతున్నాయి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**జయభేరి, నల్గొండ :**

కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు నిర్మాణం కాకముందే కూలిపోతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృష్టిపెట్టిందని అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యంగా లేదని.. ప్రజాధనాన్ని వృధా చేసిన ఆ పార్టీ నాయకులు ఇవ్వాల మాకు నీతులు చెప్పడం ఏమిటని ఆయన మండిపడ్డారు.

ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.. ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడి చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రికి.. పాఠశాలలో పిల్లలకు, టీచర్లకు త్రాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలు శాశ్వతం కాదని.. నాయకునిగా మనం చేసిన మంచి పనులే మనల్ని పదికాలాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడుతాయన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

పట్టణంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మాట్లాడుతూ.. ఇది ఒక భవనం కాదని ఎందరో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపే దీపమని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అందరు నాయకుల్లాగా.. తాను ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకునే రకం కాదని.. ప్రారంభించిన ప్రతీ పనిని పూర్తి చేసేవరకు పర్యవేక్షిస్తానని.. నిర్మాణం పూర్తియిన తర్వాత స్కిల్ సెంటర్లో నా నల్గొండ బిడ్డలకు కోర్సు ముగిసిన రెండు నుంచి మూడు నెలల్లో ఉపాధి దొరికేలా సిబ్బందితో పనిచేయిస్తానని మంత్రి తెలిపారు. ఇది తన కలల ప్రాజెక్టు అని.. నన్ను గుండెల్లో పెట్టుకున్న నల్గొండ యువత రుణం తీర్చుకోవడానికి నాకు దొరికిన అవకాశమని మంత్రి అన్నారు. యువత కూడా చెడు వ్యసనాలకు, దురలువాట్లకు లోనుకాకుండా స్కిల్ సెంటర్ లో చేరి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని నేను కోరుకుంటున్నా.

ఉద్యోగాలు రాలేదని డిప్రెషన్ లోకి వెళ్లకుండా స్కిల్ సెంటర్లో చేరి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన యువతకు సూచించారు. నల్గొండ బిడ్డలకు ఏ కష్టం వచ్చినా.. తాను అండగా ఉంటా.. కొద్ది రోజులు ఎక్కువ మంది నన్ను కలవడానికి రావడం వల్ల అందరిని కలవలేకపోతున్నా... అయ్యో మంత్రిని కలుద్దమనుకుంటే కలవలేకపోయామని నారాజు కావద్దు మీ అందరి గుండె చప్పుడు నాకు తెలుసు.. మీ ఇంట్లో మనిషిగా మీ అందరి సమస్యలను తీర్చుతానని మాటిస్తున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటా.. చెప్పిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని ప్రకటించారు.

## అజారుద్దీన్ గుడ్ బై

మైనార్టీ కోటాలో మంత్రి పదవి ఇస్తారని అజారుద్దీన్ ఆశించారు. ఈ మేరకు తన సన్నిహితులు వద్ద మనసులో మాటను చెప్పారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అజారుద్దీన్కు ఎమ్మెల్సీ ఇచ్చేందుకు ఆసక్తి చూపించడం లేదు. అజారుద్దీన్కు కాకుండా అమీర్ ఆలీ ఖాన్కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల అజారుద్దీన్ తీవ్ర అసంతృప్తిని సన్నిహితులు వద్ద వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల నుంచి ఉన్న తనకు కనీసం అవకాశం ఇవ్వకపోవడం దారుణమంటూ సన్నిహితులు వద్ద వాపోయినట్టు తెలిసింది. సుమారు పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా ఎన్నికై మైనార్టీ కోటాలో మంత్రి పదవి దక్కించుకోవచ్చని అజారుద్దీన్ భావించారు. దురదృష్టవశాత్తు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవి రావాలంటే ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకోవాలని భావించారు. ఈ మేరకు పార్టీ అగ్రనాయకులు వద్ద తనకున్న పరిచయాలు ద్వారా ప్రయత్నాలు సాగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తి కాకముందు రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నిక అనివార్య కావడంతో తన కోరిక నెరవేరుతుందని అజారుద్దీన్ భావించారు. ఈ మేరకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలను సాగించారు. కానీ, అధిష్టానం తనకు కాకుండా మరో మైనార్టీ నేత అమీర్ ఆలీ ఖాన్కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల అజారుద్దీన్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తనకు కనీసం న్యాయం చేయని పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్లిపోవడం మంచిదని ఆయన భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు ఆయన బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేశారు. 18 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన తనకు కాకుండా మరొకరికి ఎమ్మెల్సీగా అవకాశం ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. ఏఐసీసీ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇస్తానని పార్టీ పెద్దలు తనకు హామీ ఇచ్చారని, కానీ ఇవ్వకుండా మోసం చేశారంటూ అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం పని చేసిన వారికి కాకుండా వేరే వాళ్లకు ఎమ్మెల్సీలుగా ఎలా అవకాశం కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. అజారుద్దీన్ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్లో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ స్థానాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ముసలానికి దారి తీసే అవకాశముందని పలువురు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎలా చల్లారుస్తారో చూడాల్సి ఉంది.



## మాజీ ఎమ్మెల్యే సొంత డబ్బులతో వికలాంగుడికి కొత్త ఇల్లు

**జయభేరి, కామారెడ్డి, జనవరి 28:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్, షేక్ ఖాదర్ చెల్లె గండుబి, మేనకోడలు అఫ్రిన్ బేగం మాట్లాడుతూ.. పాత రాజంపేట గ్రామంలోని రైల్వే గేట్ దగ్గర రోడ్డు పక్కన పూరి గుడిసె ఉండేదని, ఆ గుడిసెలో వర్షం పడినప్పుడల్లా వాటర్ ఆగుతుండదని, దాన్ని చూసి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కి బాధ కలిగి అతనికి తన సొంత డబ్బులు 10 లక్షలు రూపాయలతో ఇల్లు నిర్మించి నూతన గృహప్రవేశం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు ముజీబోద్దిన్, ఎంపిపి పిప్పిరి ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకట్, ఉపాధ్యక్షులు కుంభాల రవి, కౌన్సిలర్స్ హఫీజ్ సలీం, లడ్డు, నాయకులు గోపి గౌడ్ గైని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామ గౌడ్, సర్పంచులు జ్ఞానేశ్వర్, రవితేజ గౌడ్, రవి ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

## ఉద్యమ కారుడు కామిడి వీరారెడ్డికి ఘన నివాళి



జయభేరి, జనవరి 28 :
తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు కామిడి వీరారెడ్డి 21 వ వర్ధంతిని మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి లో ఉన్న స్వర్గీయ కామిడి వీరారెడ్డి విగ్రహానికి సర్పంచ్ జాం రవి, ఎంపీపీ హారికమురళి గౌడ్ లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాం రవి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ తొలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు వీరారెడ్డి సేవలను గుర్తించి మూడు చింతలపల్లిని మండలంగా ప్రకటించారని అన్నారు. వీరారెడ్డి స్మారక చిహ్నంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీరారెడ్డి పేరును పెట్టాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. మారుమూల గ్రామమైన మూడు చింతలపల్లికి రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి వీరారెడ్డి వన్నెతెచ్చారని, అభివృద్ధి అంతా ఆయన చలువతోనే జరిగిందని గుర్తు చేశారు. అంతకుముందు వీరారెడ్డి కుటుంబీకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరమణారెడ్డి, వార్డు సభ్యులు వేణుగోపాల్ రావు , రాజేంద్రప్రసాద్ ,కుటుంబీకులు కామిడి మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి గౌడ్ , ఇర్మయ్య , యాదగిరి, బాలమల్లేశ్ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మల్లారెడ్డికి అభినందన సభ

- పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొనాలి
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్



జయభేరి, జనవరి 28 :
మేడ్చల్ ఎమ్మెల్యే గా మరోసారి గెలుపొందిన మల్లారెడ్డికి అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు శామిర్ పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్ తెలిపారు. ఈ నెల 29న శామిర్ పేట్ మండలం అలియాబాద్ క్రాస్ రోడ్ లో గల సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి శామిర్ పేట్ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన జెడ్పీటీసీ, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీ, మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, గ్రామాల ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మండల కార్యదర్శులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ అద్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు, సొసైటీ చైర్మన్లు , డైరెక్టర్లు,సింగిల్ విండో ఛైర్మన్ లు, మాజీ ఛైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండలంలోని గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## పిఆర్ టియుటీయస్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



జయభేరి, దేవరకొండ :
దేవరకొండ నియోజకవర్గంలో పిఆర్ టియుటీయస్ క్యాలెండర్ డైరీ ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నది అని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు దేవరకొండ అధ్యక్షులు కిరణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు. రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు కే చందర్ నాయక్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నాల్ల గోవర్ధన్. రాష్ట్ర కార్యదర్శి ఎం నారాయణ సింగ్ ,జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మయ్య , వెంకటేశ్వర్లు, చందంపేట అధ్యక్షులు ధర్మ నాయక్, కొండయ్య , లోక్య , నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడు మల్లేశ్వర్ నాయక్, ఠాగూర్, జగదీశ్వర్, జిల్లా మహిళా నాయకులు జయ చౌదరి, కళ్యాణి, భాగ్యలక్ష్మి, పద్మశ్రీ నాయకులు హన్య, TGUS జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, PTI రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికుమార్, రవి, శ్రీరాములు , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కు మాజీ హోంగార్డుల వినతి

జయభేరి, హైదరాబాద్:
తమను తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని కోరుతూ సర్వీస్ రిమూవడ్ హోంగార్డులు సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి శనివారం ఉదయం సీం నివాసం వద్దకు వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తమ ఉన్నామని గతంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు తమ సమస్యలు చెబుదామని ఎన్నిసార్లు విన్నవించినా, పట్టించుకోలేదని కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీ ప్రజావాణిలో కలిసి తమ సమస్యలు వివరించామని ఆయన సానుకూలంగా స్పందించారని మరోసారి రేవంత్ రెడ్డి కలవడానికి వచ్చినట్లు వారన్నారు.

# ఘనంగా శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళాశాల వార్షికోత్సవ వేడుకలు

- కామిడి వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం - కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి



జయభేరి, జనవరి 28 :
మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవరం తాండాలోని శ్రీబాలాజి వేంకటేశ్వర స్వామి కళాశాల 23వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కామిడి వీరారెడ్డి విగ్రహానికి కళాశాల యాజమాన్యం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అదేవిధంగా దాతల సహకారంతో నిర్మించిన సరస్వతి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం కళాశాల చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు చదువకు దూరం కాకుడదనే ఉద్దేశ్యంతో వారికి అందుబాటులో విద్యనందించాలనే లక్ష్యంతో కళాశాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.



ఈ కళాశాలలో ఇప్పటివరకు చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నారని అన్నారు. ఏలాంటి ఫీజుల ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన జరుగుతుందని అన్నారు. నిరుపేదలైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన కళాశాలకు ప్రతి ఒక్కరు సహయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజి చైర్మన్ రాంరెడ్డి, కోశాధికారి చందా నాగభూషణం, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజయ్యగుప్త, సహాయ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఎంపిటిసిలు హన్మంతరెడ్డి, పారుపల్లి నాగరాజు, సర్పంచ్ జాం రవి, ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు ఉపేందర్ రావ్ డైరక్టర్ శ్రీకాంతశర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కృషి

- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి
- నందిగామలో ఎన్ పి ఎల్ _ 7 టోర్నమెంట్ ను ప్రారంభించిన
- మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి



జయభేరి, షాద్ నగర్:
క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని గెలిచినవారు పొంగిపోకుండా, ఓడినవారు కుంగి పోకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్ రెడ్డి సూచించారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో విక్టరీ ప్లే గ్రౌండ్ లో ఎంపీటీసీ వన్ నందిగామ యూత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి చంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీఎల్ సీజన్ 7 క్రికెట్ టోర్నమెంట్ ను ట్రబుల్ షూటర్,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నందిగామ లో ఉన్న 10 శాతం వెంచర్




భూముల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు అందరం కృషి చేద్దామన్నారు. నందిగామలో ఎన్ పీఎల్ 7 క్రీడా టోర్నమెంట్ను నిర్వహిస్తున్న చంద్రపాల్ రెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాం రెడ్డి మాట్లాడుతూ..క్రికెట్ ఆటతో పాటు వాలీబాల్,కబడ్డీ,కోకో ఆ టలను నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్చిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమారస్వామి గౌడ్, నాయకులు ఏకుల అంజయ్య, బీ జంగయ్య గౌడ్, కుందారం వెంకటరెడ్డి, మామిడిపల్లి నవీన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, బి లింగం గౌడ్, పిట్టల రాములు, ఏపూరి ఆనందం, ఆకుల జ్ఞానేశ్వర్, గడ్డల శ్రీశైలం, జంగా శ్రీశైలం, మహేష్, బాలమణి, బొమ్మగల నరసింహులు, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలు



జయభేరి, నల్గొండ :
డిండి మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ శంకుస్థాపనలు చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ నుండి మంజూరైన నిధులతో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో కందుకూరు బి డబ్ల్యు రోడ్డు నుండి శాంతిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో వావిల్ కోల్, రుద్రాయిగూడెం, వడ్డెరగూడెం, సీసీ రోడ్డు పనుల కు శంకుస్థాపన, ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల నుండి 3 ,78 కోట్ల రూపాయలతో గజరాల్ తండా నుండి వాయ చెరుకుపల్లి పిడబ్ల్యు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం, ప్రతాప్ నగర్ లో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం, ఖానాపూర్ లో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం, టీ గౌరారం లో 5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం పనులకు



ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగవరం సునీత, ఎంపీడీవో ఎస్ డి డానియల్, ఏఈ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, సర్పంచులు ఇందిరా భాస్కర్ రెడ్డి, ఏమిరెడ్డి వెంకట్ రెడ్డి, దొంతినేని నాగేష్ రావు, దొంతినేని దామోదర్ రావు, జెర్పుల లక్ష్మి తిరుపతి, ఆంజనేయులు, పాత్లావత్ రాజ్ కుమార్, ఎంపీటీసీలు యాసాని హనుమంత రెడ్డి,తుం శేఖర్ రెడ్డి, శ్రీలత, నాయకులు దొంతినేని యాదగిరిరావు, రామ్ కిరణ్, పల్లా ప్రభాకర్ రెడ్డి, బద్దెల శ్రీను, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, సిపిఐ నాయకులు తుం బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎస్ కనకాచారి, విజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, లక్ పతి, లట్టుపల్లి శేఖర్ రెడ్డి, రేఖ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం



జయభేరి, కామారెడ్డి, జనవరి 28:
కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్త హీనతతో చికిత్స పొందుతున్న దేమే గ్రామానికి చెందిన అఖిలేష్ గౌడ్ అనే పేషంట్ కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో సేవా సమితి నిర్వాహకుడు మ్యాన రంజిత్ కుమార్ సహకారంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవ సమితి నిర్వాహకులు, రక్తదాత గారు మాట్లాడుతూ,యువత రక్తదానం చేయడానికి ఎప్పుడు ముందుండాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతకు జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి మ్యాన రాజు మరియు అచ్యుత్ రెడ్డి, KBS బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్ రెడ్డి అన్నకు ఆర్థిక శుభాకాంక్షలు



జయభేరి, కామారెడ్డి :
గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ గోపాల్, కార్యదర్శి, శ్రీనివాస్ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, ఎస్ రాము, కార్యదర్శి మంగళి రాజు, వార్డ్ మెంబెర్ గంగారం , మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, సత్య గౌడ్, మధుసుధన్ రెడ్డి, కైలాబ్ గౌడ్, లక్ష్మి నారాయణ, రాజు ఖాసీం, సాయగౌడ్, రాజాగాళ్ళ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు



జయభేరి, కామారెడ్డి జనవరి 28:
తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ A కాంతి వెస్లీ మర్యాద పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ పైనాటి ఓబీసీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మైనార్టీ కార్పొరేషన్ స్థితిగతులు, భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది.

## పాకిస్థాన్ లో విజృంభిస్తోన్న న్యుమోనియా..

జయభేరి, న్యూ డిల్లీ జనవరి 27
పాకిస్థాన్ లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ సుమారు 10 వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లోనే న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిన్స్ లో 200 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు .ప్రావిన్స్లో జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకూ 10,520 న్యుమోనియా కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం శుక్రవారం వెల్లడించింది. మొత్తం 220 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. వీరంతా ఐదేళ్ల లోపు పిల్లలేనని స్పష్టం చేసింది. పంజాబ్ రాజధాని లాహోర్ (Lahore) లోనే 47 మంది చనిపోయినట్లు ప్రకటించింది. అతిశీతల వాతావరణం కారణంగానే ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువ మంది పోషకాహారలోపం, న్యుమోనియా వ్యాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. ఇక గతేడాది పంజాబ్ ప్రావిన్స్లో న్యుమోనియా కారణంగా 990 మంది మరణించినట్లు ప్రభుత్వం తెలిపింది.

# అలాంటి సినిమాలు చేయనంటున్న తాప్సీ

'డంకీ' చిత్రంతో ఇటీవల చక్కటి విజయాన్ని సొంతం చేసుకొంది పంజాబీ సుందరి తాప్సీ. ప్రస్తుతం సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ భామ తన తదుపరి సినిమాల కోసం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. అలాంటి కథలో తాను నటించలేనని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఇతర నటీనటుల వ్యక్తిగత జీవితాల గురించి నేను మాట్లాడను. మనది ప్రజాస్వామ్య దేశం. ఎవరికి నచ్చింది వారు ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. నటీనటులందరికి ప్రతిభా పాటవాలతో పాటు కొన్ని బాధ్యతలు ఉంటాయి. వాటిని గౌరవిస్తూ నేను ముందుకు సాగుతాను. వ్యక్తిగతంగా మాత్రం నేను ఆ తరహా కథల్లో నటించలేను' అని చెప్పుకొచ్చింది. రణభీర్‌కపూర్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను సాధించింది. తండ్రీకొడుకుల అనుబంధం ప్రధానంగా న్యూఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే కొందరు మాత్రం ఈ సినిమాపై విమర్శలు చేశారు. హింస పాలు ఎక్కువగా ఉందని, మహిళల గౌరవాన్ని తగ్గించేలా సన్నివేశాలు ఉన్నాయని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.



# అందుకు గర్వపడుతున్నా

'సీతారామం' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసి యువతరం హృదయాలను దోచుకుంది మరాఠీ భామ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఎంట్రీకి ముందే కొన్ని హిందీ, మరాఠీ సినిమాల్లో నటించినా.. 'సీతారామం' చిత్రమే ఈ అమ్మడి కెరీర్‌కు బ్రేకనిచ్చింది. గత ఏడాది ఆమె నటించిన 'హాయ్ నాన్న' హృద్యమైన కుటుంబ కథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ సినిమా విజయానందాన్ని ఆస్వాదిస్తున్న ఈ భామ తెలుగు చిత్రసీమపై ప్రశంసలు కురిపించింది. బాలీవుడ్‌లో తనకు రొమాంటిక్ చిత్రాల్లో నటించే అవకాశం రాలేదని, తెలుగులో మాత్రం మనసుకు హత్తుకునే ప్రేమకథా చిత్రాల్లో భాగమయ్యానని ఆనందం వ్యక్తం చేసింది. తెలుగు ప్రేక్షకులు తనను క్వీన్ ఆఫ్ రొమాన్స్ అని పిలుస్తున్నారని, అందుకు చాలా గర్వపడుతున్నానని మృణాల్ ఠాకూర్ పేర్కొంది. 'బాలీవుడ్‌లో ఎన్నో అద్భుతమైన లవ్ స్టోరీస్ వచ్చాయి. ఆ సినిమాలు చూస్తూ పెరిగాను. దురదృష్టం కొద్ది ఆ జోనర్‌లో హిందీ సినిమాలు చేయలేదు. ఆ లోటును తెలుగు పరిశ్రమ తీర్చింది' అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నది.



# ప్రేమలోని కొత్త కోణం..

కార్తీక్‌రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ఐ హేట్ యు'. అంజి రామ్ దర్శకుడు. శ్రీగాయత్రి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగరాజ్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. దర్శకుడు మాట్లాడుతూ 'లవ్ సైకాలజీని ఆవిష్కరిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రేమలోని కొత్త కోణాన్ని తెలియజేస్తుంది. ప్రేమకథా చిత్రాల్లో సరికొత్త పంథాలో తెరకెక్కించాం. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.మురళీమోహన్ రెడ్డి, సంగీతం: సాకార్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అంజి రామ్.





# అదృష్టం కలిసొచ్చేనా?!

దక్షిణాది సినిమాల్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న మరో ముంబయి ముద్దుగుమ్మ కావ్యా థాపర్. మోడలింగ్ రంగం నుంచి సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ భామ రాహుల్ విజయ్ కథానాయకుడిగా నటించిన 'ఈ మాయ పేరేమిటో' అనే చిన్న సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత 'ఏక్ మినీ కథ'లో సంతోష్ శోభన్ సరసన నటించినప్పటికీ అమ్మడికి కొద్దిపాటి గుర్తింపే వచ్చిందని టాక్. ఎందుకంటే ఆ సినిమా థియేటర్ రిలీజ్ కాకుండా నేరుగా ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అయింది. ఆ మధ్య తమిళనాట రెండు మూడు చిత్రాల్లో నటించినప్పటికీ అక్కడా చెప్పుకోదగ్గ విజయం దక్కలేదనేది సినీ విశ్లేషకుల మాట. అయితే కావ్య ట్రాక్ రికార్డు గురించి లెక్కచేయకుండా ఆమెకు రెండు పేరున్న సినిమాల్లో అవకాశం ఇచ్చారు మేకర్స్. అవే 'ఈగల్', 'ఊరి పేరు భైరవకోన'. చిత్రమేమిటంటే ఈ రెండు సినిమాలూ ఒకేరోజు విడుదల కానున్నాయి. సంక్రాంతి బరిలో నుంచి తప్పుకున్న 'ఈగల్' టీమ్ రిలీజ్ డేట్‌ను ఫిబ్రవరి 9కి వాయిదా వేసుకుంది. అంతకన్నా ముందు నుంచే సేమ్ డేట్‌కు 'ఊరి పేరు భైరవకోన' షెడ్యూల్ ప్రకటించింది. ఒకే హీరోయిన్ నటించిన క్రేజీ సినిమాలు ఒకే రోజు విడుదలవుతుండటం యాదృశ్చికమే. గత ఏడాది సంక్రాంతికి ఒకేరోజు వ్యవధిలో శ్రుతిహాసన్ నటించిన 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' విడుదలలై హిట్ కొట్టాయి. ఇప్పుడు ఇదే కోవలో కావ్య నటించిన సినిమాలు వస్తున్నాయి. ఇవి విజయాన్నందుకొని ఆమె కెరీర్‌ను గాడిలో పెడతాయో లేదో చూడాలి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com